విశాలాంధ్ర నంద్యాల
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 01, నవంబర్ 2025

తడిసి ముద్దయిన పంట పొలాలు

విశాలాంధ్ర - నంద్యాల రూరల్ : ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల అలాగే పెను తుఫాను ప్రభావం వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిని తడిసిముద్దయిన పంట పొలాలను మాల మహానాడు జేఏసీ రాష్ట్ర కార్యదర్శి దస్తగిరి, నంద్యాల జిల్లా అధ్యక్షులు బండి దేవాంతకుడులు పరిస్థితుల గురించి రైతులతో మాట్లాడారు. శుక్రవారం నంద్యాల నియోజకవర్గం పరిధిలో నంద్యాల గోస్పాడు మండలాలలోని ఆయా గ్రామాలైన పాండురంగాపురం, కానాల పుసులూరు తేళ్లపూరు మిట్నాల అలాగే గోస్పాడు మండలంలోని పసురపాడు జూలపల్లి గ్రామాల్లో మాల మహానాడు బృందం సుడిగాలిల పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ "రేక్కాడితే డొక్కాడని రైతులు"ప్రతి సంవత్సరం అతివృష్టి అనావృష్టి వల్ల పంటలు దెబ్బతిని అప్పుల పాలై చాలా ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రక్కసి లాంటి పెను తుఫాను వల్ల చేతికొచ్చిన పంట వరి, మొక్కజొన్న, మినుము మిరప తడిసి ముద్దయి నేలకొరిగి వరద నీటిలో మునిగిపోయాయన్నారు. ముఖ్యంగా రైతులు వేల రూపాయలు పెట్టుబడి పెట్టి కష్టాల్లో పద్దారని అందువల్ల ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు.

కౌలు రైతుల కష్టాలు వర్ణాతీతం : కౌలు రైతులు ఎకరాకు 40 వేల నుంచి 50వేల వరకు ముందుగానే మునుగుత్త చెల్లించి సాగు చేసుకున్నారు. దీంతో భయంకరమైన తుఫాను వల్ల నోటికాటికి వచ్చిన పంట చేతికి రాకపోవడంతో వారి బాధలు చాలా వర్ణతితంగా ఉందని బృందానికి వివరించారన్నారు. కాగా కుందూ నదికి ఇరువైపులా పంటలేసిన రైతులు పూర్తిగా తుఫానువల్ల దెబ్బతిన్నారని వారన్నారు. అందువల్ల రాష్ట్ర ప్రభుత్వం ఈ క్రాఫింగ్‌తో సంబంధం లేకుండా నంద్యాల జిల్లా వ్యాప్తంగా రైతులకు కౌలు రైతులకు బీమా సౌకర్యం కల్పించి వారి కుటుంబాలను ఆదుకోవాలని జిల్లా ప్రభుత్వ అధికారులను పత్రిక ముఖ్యంగా విన్నవించారు.పొలాలను పరిశీలించిన వారిలో రాయలసీమ అధ్యక్షులు మద్దిలేటి, మాలమహానాడు నంద్యాల మండల యువజన అధ్యక్షులు దేవదాస్ శివుడు పాల్గొన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి

దళారుల నుండి రైతన్నలను ప్రభుత్వం ఆదుకోవాలి

విశాలాంధ్ర - రుద్రవరం : మొక్కజొన్న పంటలను సాగు చేసి పంట రైతుకు చేతికందే సమయానికి తుఫాను ప్రభావంతో గింజలు తడిసి తీవ్రంగా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకోవాలని రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సోమన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని పెద్ద కంబలూరు గ్రామ పరిసరాలలో రైతులు పండించిన మొక్కజొన్న పంటను, రోడ్ల వెంట ఆరబెట్టిన గింజలను ఆయన పరిశీలించారు. సిపిఐ రైతు సంఘం మండల కార్యదర్శి బాల నరసింహుడుతో కలిసి పరిశీలించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన క్వింటా 2 వేల 4 వందల తో రైతులు పండించిన మొక్కజొన్న ను ప్రభుత్వమే స్వయంగా కొనుగోలు చేసి రైతులను ఆదుకోవాలని అన్నారు. మొక్కజొన్న పంట సాగుచేసిన ప్రతి రైతు పంట చేతికందే సమయానికి ప్రకృతి వైపరీత్యాలతో ఒకవైపు నష్టాల ఊబిలో పడుతుంటే ఇదే అదునుగా భావించిన దళారులు రైతులకు మాయమాటలు చెప్పి రైతు ఇంకా నష్టాల ఊబిలో పడేటట్లు చేయడం ఎంతో దారుణం అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి దళారుల మధ్య నుండి రైతన్నలను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కార్యదర్శి పాములేటి, గ్రామ రైతులు రామకృష్ణ, కాశన్న, శరభారెడ్డి, నరసింహ, కుమార్ రెడ్డి, వెంకటేశ్వర్లు, ఆదినారాయణ, రామారావు, కృష్ణవేణమ్మ తదితరులు పాల్గొన్నారు.

మరోసారి ఉద్రిక్తత

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : నంద్యాల మున్సిపల్ హాల్ యందు శుక్రవారం జరిగిన సాదారణ సమావేశం మరోసారి ఉద్రిక్త వాతావరణంలో సాగింది. ఛైర్ పర్సన్ మాబున్నీసా అధ్యక్షతన, కమిషనర్ బి.శేషన్న ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో మొదటి నుంచే టీడీపీ, వైసీపీ కౌన్సిలర్ల మధ్య వాగ్వివాదాలు చెలరేగాయి. సభ అజెండాలోని టీడీపీ కార్యాలయ స్థల కేటాయింపు అంశం చదువుతుండగానే వైసీపీ కౌన్సిలర్లు లేచి తీవ్రంగా అభ్యంతరం తెలిపారు. దీనిపై ఛైర్ పర్సన్ మాబున్నిసా "ఆ అంశం రద్దు చేయబడినది" అని ప్రకటించడంతో టీడీపీ కౌన్సిలర్లు మండిపడి, "మా పార్టీకి స్థలం కేటాయించకపోవడం అన్యాయమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే వారు సభ నుండి వాకౌట్ చేశారు. టీడీపీ కౌన్సిలర్లు వెళ్లిపోవడంతో సభ సజావుగా కొనసాగింది. మొత్తం 31 అజెండా అంశాలలో 30 అంశాలు ఆమోదం పొందాయి. వైసీపీ కౌన్సిలర్ కృష్ణమోహన్ మాట్లాడుతూ మేము పెట్టిన వర్క్ ప్రపోజల్స్ అమలు కావడం లేదని వాపోయారు. దీనిపై ఛైర్ పర్సన్ మాబున్నిసా సీరియస్‌గా స్పందించారు. మున్సిపల్ కమిషనర్ బి.శేషన్న మాట్లాడుతూ మున్సిపాల్టీ వద్ద ప్రస్తుతం కోటి రూపాయలే ఉన్నా, 4 కోట్ల విలువైన పనులు కొనసాగుతున్నాయని, వడ్డీలు, కంతులు చెల్లించడానికే వచ్చే ఆదాయం సరిపోతుందని వివరించారు. ఛైర్ పర్సన్ మాబున్నిసా మాట్లాడుతూ "భూమి పూజ చేసిన పనులు వెంటనే ప్రారంభించాలని, మున్సిపాల్టీ ఆదాయం పెరగాలంటే ప్రతి ఒక్కరూ సహకరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎమ్.ఇ గురప్ప యాదవ్, డీఈలు నాగభూషణ్ రెడ్డి, పవన్ కుమార్, రసూల్ , శానిటేషన్ సూపర్‌వైజర్ మురళీధర్, ఇన్‌స్పెక్టర్లు లక్ష్మీనారాయణ, శివ ప్రసాద్ రెడ్డి, ఆర్.ఓ వెంకటరెడ్డి, రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ యుగంధర్, ఏఈలు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ఎదగాలి

విశాలాంధ్ర - బనగానపల్లె: ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా ప్రభుత్వ ఆసుపత్రులు ఎదగాలనేది కూటిన ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రోడ్లు భవనాలు పెట్టుబడులు శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం నాడు ప్రభుత్వ ఆసుపత్రిలో జాతీయ గ్రామీణ ఆరోగ్య మిషన్ నిధులు రూ.12 లక్షల విలువగల 17 కంప్యూటర్లను ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి మాట్లాడుతూ సర్జరీలు చేసేందుకు ప్రభుత్వ ఆసుపత్రికి కావాల్సిన సదుపాయాలు కల్పించామన్నారు. 18 మంది డాక్టర్లు ప్రభుత్వ ఆసుపత్రిలో అందుబాటులో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల జిల్లా వాణిజ్య విభాగ చైర్మన్ టంగుటూరి సీనయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, మంత్రి పిఏలు మురళీమోహన్ రెడ్డి, రామలింగారెడ్డి విష్ణువర్ధన్ , ప్రభుత్వ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి బీసీ రాక..

విశాలాంధ్ర-అవుకు: రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం అవుకు పట్టణంలో పర్యటించనున్నారు అని అవుకు మండల తెలుగుదేశం అధ్యక్షుడు ఉగ్రసేనారెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అవుకు పట్టణంలో డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొంటారని, మార్కెట్ ను సందర్శిస్తారని అన్నారు. అనంతరము పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలతో ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొంటారని అన్నారు.

బాధితులకు న్యాయం చేస్తాం : కలెక్టర్

విశాలాంధ్ర బ్యూరో - నంద్యాల : దొర్నిపాడు మండలంలో హెల్త్ అండ్ వెల్త్ ఫైనాన్స్ సొల్యూషన్ పేరుతో పనిచేసిన సంస్థ ఉద్యోగాల పేరుతో ప్రజలను మోసం చేసిన ఘటనపై బాధితులకు న్యాయం చేసేందుకు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి తెలిపారు. శుక్రవారం నంద్యాల కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్ హాల్ లో హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించిన బాధితులతో కలెక్టర్ జి. రాజకుమారి, జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ సంయుక్తంగా సమావేశం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ కొల్లా బత్తుల కార్తీక్, ఆళ్లగడ్డ డిఎస్పి ప్రమోద్ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ "హెల్త్ అండ్ వెల్త్" అనే సంస్థ "వర్క్ ఫ్రమ్ హోమ్" పేరుతో ఉద్యోగాలివ్వాలన్న నెపంతో సుమారు 850 మంది బాధితుల నుండి ఒక్కొక్కరి వద్ద 3.6 లక్షల రూపాయలు వసూలు చేసిందని, ఒక్కొక్కరు నెలకు అరగంట పని చేస్తే రూ.40 వేల జీతం ఇస్తామని చెప్పి చాలామందిని నమ్మబలికారని, దీంతో బాధితులు ఇంట్లోని బంగారం, ఇళ్లు, ఆస్తులను తాకట్టు పెట్టి ఆ సంస్థ నిర్వాహకులకు డబ్బులు చెల్లించినట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ మాట్లాడుతూ హెల్త్ అండ్ వెల్త్ సంస్థకు డబ్బులు చెల్లించి మోసపోయిన బాధితుల ఫిర్యాదుల ఆధారంగా ఈనెల 14వ తేదీన అధికారికంగా ఎఫ్ఐఆర్ నమోదు చేసినట్లు తెలిపారు. కేసు నమోదయిన అనంతరం చట్టపరమైన అన్ని ప్రక్రియలు వేగంగా ముందుకు సాగుతున్నాయని చెప్పారు. బాధితులు తమ వద్ద ఉన్న సంబంధిత వివరాలు, సాక్ష్యాలు, బ్యాంక్ రసీదులు వంటి సమాచారాన్ని పోలీసు శాఖకు అందిస్తే, విచారణ మరింత సులభతరం అవుతుందన్నారు. పోలీస్ శాఖ ఇప్పటికే సంస్థ నిర్వాహకుల బ్యాంకు ఖాతాలు, ఆస్తుల వివరాలను గుర్తించే ప్రక్రియలో ఉందని తెలిపారు. అవసరమైన ఆధారాలు సేకరించిన తర్వాత, ఆస్తులను సీజ్ చేసి కోర్టుకు అప్పగించడం, తద్వారా బాధితులకు తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని ఎస్పీ స్పష్టం చేశారు.

పచ్చదనానికి గొడ్డలి వేటు

విశాలాంధ్ర- కోవెలకుంట్ల: కోవెలకుంట్ల నుండి జమ్మలమడుగుకు వెళ్లే రహదారిలో పచ్చని చెట్లను రోడ్డు విస్తరణ పేరుతో తొలగిస్తున్నారు. బ్రిటిష్ కాలంలో వందల సంవత్సరాల క్రితం నాటిన చెట్లు రోడ్డుకు ఇరువైపులా అందంగా పరుచుకొని ఉన్నాయి. ఈ చెట్లు పచ్చదనంతో పాటు రహదారి పై వెళ్లే వాహనదారులకు సేదను తీర్చేవి.అయితే నేషనల్ హైవే 167 నిర్మాణంలో భాగంగా రహదారి విస్తరణ చేపట్టాల్సిన అవసరం ఏర్పడింది. దీంతో ఎప్పుడో బ్రిటిష్ పరిపాలనా కాలంలో వందల ఏళ్ల క్రితం నాటిన చింత చెట్లు నేల కొరకుతున్నాయి. దీంతో ఈ ప్రాంత ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ప్రయాణం సాగిస్తూ ఈ చెట్ల నీడలో సేదతీరిన పకృతి ప్రేమికులు నేలకొరుగుతున్న చెట్లను చూసి ఆవేదనతో కంట తడి పెడుతున్నారు.వారి జీవితాలలో భాగమైన ఈ వృక్షాలు కనుమరుగవుతుండడం వారిని తీవ్రంగా కలిచి వేస్తోంది. రహదారుల అభివృద్ధిలో భాగంగా ఈ ప్రాంత ప్రజలకు చిరకాల స్వప్న మైన నంద్యాల - జమ్మలమడుగు నేషనల్ హైవే కలను నెరవేరుస్తూ కేంద్ర ప్రభుత్వం నేషనల్ హైవేగా మారుస్తూ రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసింది. నంద్యాల జిల్లా మీదుగా వెళుతున్న ఈ నేషనల్ హైవే నంద్యాల నుండి కడప జిల్లా సరిహద్దు వరకు రూ.691. 81 కోట్ల రూపాయలతో 62.01 కిలోమీటర్ల రహదారిని నిర్మించనున్నారు. అయితే ఈ రహదారి నిర్మాణంలో చాలా గ్రామాల్లో బైపాస్ లు నిర్మించనున్నారు. ఈ రహదారి నిర్మాణం పూర్తి నంద్యాల-కడప జిల్లాల మధ్య ప్రయాణం సులభతరం అవుతుంది. ఇదిలా ఉండగా ఏళ్ల నాటి పచ్చని చెట్లు అభివృద్ధిలో భాగంగా తొలగిస్తున్నప్పటికీ రహదారి నిర్మాణం పూర్తయిన అనంతరం రోడ్డుకు ఇరువైపులా పచ్చ దనాన్ని అభివృద్ధిచేసేలా మొక్కలు నాటి వాటిని సంరక్షించి మునుపటిలా వృక్షాలుగా పెరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రకృతి ప్రేమికులు కోరు తున్నారు. ఇందుకోసం నేషనల్ హైవే రహదారి నిర్మాణం తో చేతులు దులుపు కోకుండా రాధారి నిర్వహణ చేపట్టే యాజమాన్యాలు పచ్చదనాన్ని పెంపొందించేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

పచ్చధనంతో ఆహ్లాదకరంగా ఉన్న రోడ్డు

చెట్లు నరకడంతో బోసిపోయిన రోడ్డు

మరో స్వాతంత్ర పోరాటానికి సిద్ధం

విశాలాంధ్ర - నంద్యాల అర్బన్ : ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు నంద్యాల జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. నంద్యాల జిల్లా కేంద్రంలో కార్మిక అడ్డాల్లో జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం సీపీఐ కార్యాలయం ఎదుట ఏఐటీయూసీ జెండాను ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభను ఉద్దేశించి ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పి.సుంకయ్య, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి నాగరాముడు, ఏఐటీయూసీ నంద్యాల పట్టణ అధ్యక్ష కార్యదర్శులు డి.శ్రీనివాసులు, భూమన శ్రీనివాసులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు సుశీలమ్మ, ఆర్టీసీ కాంటాక్ట్ వర్కర్స్ యూనియన్ నాయకులు నాగరాజు, శివ, ట్రాలీ ఆటో యూనియన్ నాయకులు రమణారెడ్డి, కార్మికులు పాల్గొన్నారు.

డోన్ : కార్మికులకు అండ, ఏఐటీయూసీ జెండా అని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు,ఎన్. లెనిన్ బాబు అన్నారు. ఏఐటీయూసీ 105వ ఆవిర్భావ దినోత్సవాన్ని శుక్రవారం పట్టణంలోని సీపీఐ కార్యాలయం ముందు ఏఐటియుసి 105వ వ్యవస్థా పక దినోత్సవం డోన్ ఏఐటీయూసీ అధ్యక్ష,కార్యదర్శులు అన్వర్, అబ్బాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కె.రామాంజనేయులు, ఎన్.లెనిన్ బాబులు ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 1920లో ఏర్పడి పోరాటాలకు ఉద్యమాలకు చరిత్రలో ఏఐటీయూసీకి ప్రాముఖ్యత ఉందన్నారు. ఎంతోమంది కార్మిక కర్షకుల ప్రాణాలు త్యాగానికైనా వెనకాడకుండా కార్మికుల కోసం ముందుండి పోరాడే ఏకైక ఘనత చరిత్ర ఏఐటియుసి సంఘానికి మాత్రమేనని ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి నారాయణ,అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు జులేఖ,మండల అంగన్వాడి వర్కర్స్ యూనియన్ నాయకురాలు స్వర్ణలత, హమాలీ యూనియన్ నాయకులు భాస్కర్, కృష్ణ తదితర కార్మికులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - కోవెలకుంట్ల: కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పనికి సమాన వేతనం కల్పించేలా చర్యలు తీసుకోవాలని ఏఐటీయూసీ నాయకులు ప్రభుత్వాన్నీ కోరారు. ఏఐటీ యూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా గురువారం పట్టణంలోని పాండురంగ స్వామి గుడి సమీపంలో ఏఐటీయూసీ కోవెలకుంట్ల కార్పెంటర్ల అసోసియేషన్ మండల అధ్యక్షుడు రామాంజనేయులు అధ్యక్షతన బనగానపల్లె నియోజకవర్గం కార్యదర్శి కుళాయిస్వామి ఆశ వర్కర్ల నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వేదవతిలు ముఖ్యఅతిథిగా పాల్గొని జెండా ఆవిష్కరణ ఆవిష్కరించారు.

వేడుకలను నిర్వహించి ఏఐటీయుసీ అరుణ పతాకాన్ని మండల కార్యదర్శి తిరుమలేష్ ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ మండల కార్యదర్శి భార్గవ్.యన్నా మాట్లాడారు.. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా కోశాధికారి ఉదయ్ ఎబిటీయుసీ మండల నాయకులు బాలు, తదితరులు పాల్గొన్నారు.

ఆశావర్కర్ల సమస్యలు పరిస్కరించాలి

బనగానపల్లె : పట్టణంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఏఐటీయూసీ నియోజకవర్గ సెక్రటరీ కుళాయి స్వామి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. పెట్రోల్ బంక్ కూడలి నందు సీపీఐ సీనియర్ నాయకులు సంజీవులు ఏఐటీయూసీ జెండా ఆవి ష్కరణ చేశారు. ఏఐటియుసి ఆశ వర్కర్ల నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి వేదవతి, రాష్ట్ర సమితి సభ్యురాలు మహాలక్ష్మి మాట్లాడుతూ ఆశ వర్కర్లకు చనిపోతే ఇన్సూరెన్స్, మెడికల్ సెలవులు సాధించిన ఘనత ఒక ఏఐటీయూసీ మాత్రమే అని తెలిపినారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు సుబ్బలక్ష్మి మహాలక్ష్మి, ప్రమీల, పుష్పవతి, రామ తులసమ్మ ,దిన, ఖాదర్, తదితరులు పాల్గొన్నారు.

నందికొట్కూరు : మరో స్వతంత్ర పోరాటానికి కార్మికులు సిద్ధం కావాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు రఘురాం మూర్తి పిలుపునిచ్చారు. శుక్రవారం నందికొట్కూరు ఏఐటీయూసీ పట్టణ సమితి ఆధ్వర్యంలో ఏఐటీయూసీ 106వ వార్షికోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పటేల్ సెంటర్ నందు ఏఐటియుసి జెండాను ఆవిష్కరించారు.ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు మహానంది, పట్టణ నాయకులు శివ,తదితరులు పాల్గొన్నారు.

పనికి సమాన వేతనం కల్పించాలి

కార్మికులకు అండగా ఏఐటీయూసీ జెండా

విశాలాంధ్ర - కొలిమిగుండ్ల : అన్నివేళలా కార్మికులకు అండగా ఉండేది ఏఐటియుసి జెండా నేనని ఏఐటియుసి మండల కార్యదర్శి వి.మహేష్ అన్నారు. శుక్రవారం ఏఐటియుసి 105వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిపిఐ,ఏఐటీయూసీ, ఏఐకేఎస్, ఆటో యూనియన్ నాయకుల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాల నుండి పోలీస్ స్టేషన్ ఎస్బిఐ ఆర్టిసి బస్టాండ్ మీదుగా తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏఐకేఎస్ మండల కార్యదర్శి ఎల్ఐసి పుల్లయ్య, పట్టణ కార్యదర్శి సూర్యనారాయణ, వేణుగోపాల్ రెడ్డి, వినయ్, పెద్దయ్య,ఆటో యూనియన్ అధ్యక్షులు చంటి, కార్యదర్శి కంబగిరి స్వామి, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

బేతంచెర్ల : పట్టణంలోని సీపీఐ కార్యాలయం నందు ఏఐటీయూసీ మండల కార్యదర్శి తాలూకా తిరుమలేష్ ఆధ్వర్యంలో ఏఐటీయుసీ 106వ ఆవిర్భావ దినోత్సవ

మోదీ కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటం

ఆత్మకూరు రూరల్ : కార్మిక వ్యతిరేక విధానాలపై పోరాటానికి సిద్ధం కావాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎం.రమేష్ బాబు సీపీఐ ఆత్మకూరు తాలూకా కార్యదర్శి ప్రతాప్‌లు పిలుపునిచ్చారు. ఏఐటీ యూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరిం చుకొని ఆత్మకూరులో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం గౌడ్ సెంటర్‌లో సిపిఐ కార్యాలయం దగ్గర ఏఐటియుసి జండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఏఐటియుసి పట్టణ నాయ కులు చాంద్, లల్లు అహమద్ హుసేన్, అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కొత్తపల్లి పట్టణ నాయకులు వెంకట శివుడు మూర్తి జాబి మున్న వెంకటేశ్వర్లు షేక్షావలి తదితరులు పాల్గొన్నారు.

అవుకు: అవుకు పట్టణంలో ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు సీపీఐ అవుకు కార్యదర్శి నాగాంజనేయులు ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. బస్టాండ్ ప్రాంతంలో ఏఐటీయూసీ జెండాను నాగాంజనేయులు ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారంలో ఏఐటీయూసీ ఎప్పుడు ముందు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల సహాయ కార్యదర్శి అందే రమేష్, రజాక్ భాష, సునీల్, పుల్లయ్య యాదవ్, మహేష్, రవి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు రైతు మృతి

విశాలాంధ్ర - చాగలమర్రి : మండలంలోని ముత్యాలపాడు గ్రామ సమీపంలోని మంగమ్మబరకలు సమీపంలో భవనాశి వాగు నుంచి ముత్యాలపాడు చెరువుకు నీటిని అనుసంధానం చేసే స్లూయిస్కు అడ్డుకట్ట వేసే క్రమంలో ప్రమాదవశాత్తు జారిపడి రైతు రంగయ్య(61) శుక్రవారం మృతి చెందాడు. గ్రామస్థులు, ఎస్సై సురేష్ తెలిపిన వివరాల మేరకు ముత్యాలపాడు గ్రామం నుంచి మంగమ్మ బరకలు ప్రాంత సమీపంలో భవనాశి వాగు నుంచి ముత్యాలపాడు చెరువుకు నీటిని తరలించేందుకు అక్కడ ఒక స్లూయిస్ లాగా ఏర్పాటు చేశారు. ఇటీవల అధిక వర్షాలకు భవనాశి ఉధృతంగా ప్రవహిస్తుండడంతో స్థానిక స్లూయిస్ నుంచి భారీగా నీరు వస్తుండడంతో సమీప పొలాలు నీట మునిగాయి. దీంతో ముత్యాలపాడు గ్రామాని చెందిన రైతు రంగయ్య, సుబ్రహ్మణ్యం, నరసింహుడు, బడేబై, రామూర్తిలతో పాటు మరి కొందరు రైతులు స్లూయిస్ ను మూసివేసేందుకు ఇనుపకటాంజనం తీసుకెళ్లారు. అక్కడ స్లూయిస్ మూసే క్రమంలో కిందివైపునున్న రంగయ్య ఇనుప కటాంజనంలో ఇరుక్కుపోయాడు. నీటి ప్రవాహం అధికమవ్వడంతో కటాంజనం తొలగించే సమయానికే రంగయ్య మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఎస్సై సురేష్ సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. కుటుంబీకులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలి

విశాలాంధ్ర-పాణ్యం : మొంథా తుఫాన్ బీభత్సంతో నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని, ప్రభుత్వం నుండి పరిహారం అందకపోతే రైతుల తరఫున పోరాడతామని మాజీ ఎమ్మెల్యే వైయస్సార్సీపి నంద్యాల జిల్లా అధ్యక్షుడు కాటసాని రాంభూపాల్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని అనుపూరు, ఎస్ కొత్తూరు,మద్దూరు, పాణ్యం,తుగర్చేడు గ్రామాలలో శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కాటసాని తుఫాను ప్రభావంతో మునిగిపోయిన పంటలను పరిశీలించి,రైతులు ఎవరు అధైర్య పడకుండా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కాటసాని మాట్లాడుతూ తుఫాను ప్రభావంతో జిల్లాలో సుమారు 39 వేల హెక్టార్లలో పంట నష్టం జరిగిందనన్నారు. ఈ క్రాఫ్ నమోదు సంబంధం లేకుండా నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుని పరిహారం చెల్లించాలనన్నారు.మా ప్రభుత్వ హయాంలో జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రతి రైతుకు ఉచితంగా ఈ క్రాఫ్ నమోదు చేయించడం జరిగిందన్నారు. తడిసిన,రంగు మారిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి రైతులకు అండగా ఉండాలనన్నారు.కొత్తూరులో విలేజ్ హార్టికల్చర్ అధికారిపై రైతులు పెద్ద ఎత్తున ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు.రైతుల ప్రతి ఎకరానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు పెట్టి నష్టపోవడం జరిగిందనన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు సూర్యనారాయణ రెడ్డి,కరుణాకర్ రెడ్డి,సద్దల చంద్రశేఖర్ రెడ్డి,శ్రీనాథ్ రెడ్డి,నారాయణస్వామి,శరభయ్య స్వామి,శ్రీనివాసరెడ్డి,నాగేంద్ర, రామలక్ష్మయ్య,రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

డివైడర్‌ని కారు ఢీకొని ఒకరి మృతి

విశాలాంధ్ర - ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ మండలం బత్తులూరు గ్రామ సమీపంలో శుక్రవారం రోడ్డు ప్రమాదం సంభవించింది.. కడప పట్టణానికి చెందిన వెంకట రమణారెడ్డి కడప నుంచి కర్నూల్ కు కారులో వెళ్తుండగా బత్తలూరు సమీపంలో కారు డివైడర్ ని ఢీకొని అవతల రోడ్డు సమీపంలోని పొదల్లో పడింది. దీంతో కారు నడుపుతున్న వెంకట రమణారెడ్డి (60) మృతిచెందగా వినయ్ అనే వ్యక్తికి గాయాలయ్యాయి. వారిని ఆళ్లగడ్డ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం వినయ్ ను నంద్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలానికి రూరల్ ఎస్సై వర ప్రసాద్ చేరుకుని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో

విశాలాంధ్ర కర్నూలు
www.visalaandhra.com
కర్నూలు, శనివారం 01, నవంబరు 2025

డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలి : ఏఐఎస్ఎఫ్

విశాలాంధ్ర - వెల్దుర్తి : మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు డి.సోమన్న అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వెల్దుర్తి నుంచి జిల్లాకు 30 కిలో మీటర్లు దూరం ఉన్నందున ఇంటర్ అయిపోయిన విద్యార్థులు డిగ్రీ చద వాలనుకుంటే కర్నూలుకి వెళ్ళవలసి వస్తుందని, డోన్ వెళ్లాలనుకుంటే మరో జిల్లా కావడంతో విద్యార్థులు ఇబ్బం దులు పడుతున్నారన్నారు. వెల్దుర్తి, క్రిష్ణగిరి మండలానికి చెందిన రామళ్లకోట, తదితర ప్రాంతాల మధ్య ఉన్న వారు డిగ్రీ చదవాలంటే కర్నూలుకి వెళ్లాల్సిందేన న్నారు. వెల్దుర్తి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేస్తే రెండు మండలాలకు గ్రామీణ ప్రాంతాలకు చదువుకోవ డానికి అనుకూలంగా ఉంటుందని, తక్షణమే వెల్దుర్తి మండలంలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో విద్యా రంగ సమస్యల పరిష్కారం కోసం ఇచ్ఛాపురం నుంచి హిందూపురం వరకు ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర బస్సు యాత్ర ప్రారంభం అవుతుందని, ఈ నెల బస్సు యాత్ర 10వ తేదీ కర్నూల్లోకి వస్తుందని 10న కర్నూలులో నిర్వహించే విద్యార్థుల సభను పెద్ద ఎత్తున మండలం నుంచి పాల్గొనాలని కోరారు. ఏఐఎస్ఎఫ్ మండల నాయకులు శ్రావణ్, అభిరామ్, గోపి, వంశి, కృష్ణ, హేమంత్, నందు, రఫీ పాల్గొన్నారు.

ఏఐటీయూసీ 106 ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర - కర్నూలు: ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా కర్నూలు నగర హెూటల్, బేకరీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏఐటీయూసీ జిల్లా కార్యాలయంలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హెూటల్ వర్కర్స్ యూనియన్ నగర అధ్యక్షులు జి.పురుషోత్తం అధ్యక్షతన వహించగా, జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడుతూ ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవ సందర్భంగా 50 మంది హెూటల్ కార్మికులు రక్తదానం చేయడం ఎంతో సంతోషకరమైన విషయమన్నారు. రక్తం ఇచ్చి ప్రాణదాతలుగా మారిన హెూటల్ కార్మికులందరికీ జిల్లా సమితి పక్షాన ధన్యవాదాలు తెలిపారు. హెూటల్, బేకరీ వర్కర్స్ యూనియన్ నగర కార్యదర్శి టి.రామాంజనేయులు మాట్లాడుతూ నగరంలో ఉన్న హెూటల్స్, బేకరీ కార్మికులకు అనేక సమస్యలు ఉన్నాయని కార్మికులకు జ్వరం వచ్చిన, జబ్బు వచ్చినా కుటుంబాలు పస్తులు ఉండే పరిస్థితి ఉందన్నారు. సీపీఐ నగర కార్యదర్శి కె.రామకృష్ణారెడ్డి, ఏఐటీయూసీ నగర అధ్యక్ష కార్యదర్శులు బి.వెంకటేష్, జి.చంద్రశేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణారెడ్డి, హెూటల్ వర్కర్స్ యూనియన్ ఉపాధ్యక్షుడు నాగేంద్ర, ట్రెజరర్ రంగనాయకులు, అయ్యన్న, శ్రీకాంత్, గంగావతి మృతుజావలి పాల్గొన్నారు.

పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ నిధులను విడుదల చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : పెండింగ్‌లో ఉన్న ఆరోగ్యశ్రీ నిధులు ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని సీపీఐ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి నగర సహాయ కార్యదర్శి మహేష్ అధ్యక్షత వహించారు. ఈ ధర్నాను ద్దేశించి సీపీఐ సీనియర్ నాయకులు కె.జగన్నాథం, నగర కార్యదర్శి పి.రామకృష్ణారెడ్డిలు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ఆరోగ్యశ్రీ వైద్య సేవలు నిలిచిపోయి 20 రోజులు అవుతున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదన్నారు. పేదలకు అందిస్తున్న వైద్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహ రిస్తున్న కూటమి ప్రభుత్వానికి తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరు తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఈ ధర్నా కార్యక్రమంలో సీపీఐ నగర కార్యవర్గ సభ్యులు నాగరాజు, బీసన్న, అన్వర్, సోమన్న, ఏఐవైఎఫ్ కార్యదర్శి కె.శ్రీని వాసులు, నగర అధ్యక్షులు నాగరాజు, అశోక్, ప్రసాదు, రాముడు, కరీ ముని, ఆదిలక్ష్మి, మహిళా నాయకులు పాల్గొన్నారు.

కార్మిక రాజ్యస్థాపనే లక్ష్యం

విశాలాంధ్ర బ్యూరో - కర్నూలు : కార్మిక రాజ్య స్థాపన ఏఐటీయూసీ లక్ష్యమని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి ఎస్.మునెప్ప అన్నారు. శుక్రవారం ఏఐటీయూసీ 106వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా కార్యాలయం పతాకాన్ని సీనియర్ నాయకులు ఎన్ మనోహర్ మాణిక్యం ఎగరవేశారు. అనంతరం ఏఐటీయూసీ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి గురుదాస్ గుప్తా చిత్రపటానికి ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.మునెప్ప పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1920 అక్టోబర్ 31వ తేదీన మహారాష్ట్రలోని బొంబాయి నగరంలో భారతదేశ స్వతంత్ర సమరయోధులు లాలా లజ పతిరాయ్, బిపిన్ చంద్రపాల్, ఎస్సే డాంగే ఏర్పాటు చేసిన మొట్టమొదటి కేంద్ర కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్నారు. 105 ఏళగా భారతదేశ కార్మిక వర్గానికి అనేక పోరాటాలు త్యాగాలు చేసి 44 కార్మిక చట్టాలను సాధించడంలో ఏఐటీయూసీ అగ్రబాగాన ఉందన్నారు. బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు బ్యాంకు రుణాల పన్నుల్లో మినహాయింపు ఇస్తూ. 16 వేల కోట్ల రూపాయలు బ్యాంకుల అప్పులను రద్దు చేస్తూ కార్పొరేట్ల కడుపు నింపుతూ కష్ట జీవులైనటువంటి కార్మిక వర్గానికి అన్ని రకాల ధరలు పెంచి కార్మికుల నడ్డి విరుస్తూందని వ్యవహరిస్తుందని వారు ఆవేదన చెందారు. కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేసి కాంట్రాక్టు విధానాన్ని రద్దు చేయాలని, కాంట్రాక్ట్ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా తీసుకోవాలని, ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని కొనసాగించి కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మిక సంఘం సంక్షేమ బోర్డు పున్న ప్రారంభించి లబ్ధిదారులకు డబ్బులు విడుదల చేయాలని భవిష్యత్తులో జరిగే ఎలాంటి పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమానికి ఏఐటీయూసీ నగర కార్యదర్శి జి.చంద్రశేఖర్ అధ్యక్షతన వహించారు. ఏఐటీయూసీ నగర అధ్యక్షులు బి.వెంకటేష్, ఉప ప్రధాన కార్యదర్శి టి.రామాంజనేయులు, నాయకులు ఆశాబేగం, ఈశ్వర్, ఆర్ కృష్ణారెడ్డి, బి.రాము, జి.నాగరాజు, గణేష్, బి.నల్లన్న, రహిమాన్, రేణుక, కురవకృష్ణ, పులగం మద్దిలేటి, బాబూలాల్, నాగశేషులు, స్వాములు, హనుమంతు, పురు షోత్తం, రంగనాయకులు, నర్సింలు, ముర్తుజావలి ఏపీ మహిళా సమాఖ్య నాయకురాలు ఎస్.గిడ్డమ్మ శ్రావణి, భారతి, నాయకులు కె.శ్రీనివాసులు, ఎం.బీసన్న, చంటి, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

105 ఏళ్ల క్రితం దేశంలో ఏర్పడిన మొట్టమొదటి కార్మిక సంఘం, దేశ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న సంఘం ఏఐటీసీ అని జిల్లా అధ్యక్షుడు అజయ్ బాబు అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ దేశంలో మౌలిక సమస్యల పరిష్కారం కోసం, కార్మికుల హక్కుల కోసం, కార్మికుల రక్షణ కోసం పోరాటం చేసిన సంఘం ఏఐటీయూసీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా సహాయ కార్యదర్శి ఓబి నాగరాజ్, ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర నాయకులు గిరి మల్లప్ప, పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వైటి భీమేశ్ బి.వెంకన్న, జిల్లా సమితి సభ్యులు హుసేని శిక్షావలి, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జాన్ బాబు శేఖర్ అన్న జాన్ బాబు శేఖర్ అన్న గుండంజి మహేష్ తదితరులు పాల్గొన్నారు. // ఆదోని క్రైం

కార్మికుల హక్కుల సాధనకై ఉద్యమాలు చేపడుదామని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎన్. కృష్ణయ్యలు పిలుపునిచ్చారు. శుక్రవారం ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడు కలను పత్తికొండలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ కూడలిలో ఏఐటీయూసీ పతాకాన్ని సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య ఆవిష్కరించారు. **ఘనంగా గురుదాస్ దాస్ గుప్తా వర్ధంతి వేడుకలు:** కార్మిక వర్గ నేత గొప్ప పార్లమెంటేరియన్ గురుదాస్ దాస్ గుప్తా ఆరవ వర్ధంతి వేడుకలను స్థానిక చదువుల రామయ్య భవనంలో ఘనంగా నిర్వహించారు.. సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, ఏఐటీయూసీ జిల్లా డిప్యూటీ కార్యదర్శి ఎస్.కృష్ణయ్య, సీపీఐ మాజీ జిల్లా కార్యదర్శి పి.భీమ లింగప్పలు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఏఐటీయూసీ నియోజకవర్గ అధ్యక్ష, కార్యదర్శులు నెట్టికంటయ్య, రంగన్న, సీపీఐ మండల కార్యదర్శి యు.కారుమంచి, పట్టణ కార్యదర్శి రామాంజనేయులు, జిల్లా సమితి సభ్యులు కారన్న, ఏఐటీయూసీ నాయకులు మాదన్న, రాజప్ప, గుండు బాష, వెంకటరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. // పత్తికొండ

కటారుకొండకు పత్తికొండ ఎమ్మెల్యే రాక

విశాలాంధ్ర - క్రిష్ణగిరి : మండల పరిధిలోని కటరుకొండ గ్రామానికి పత్తికొండ శాసనసభ్యులు కేఈ శ్యాంబాబు నవంబర్ 3న వస్తున్నట్లు గ్రామ సర్పంచ్, సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి నక్కి లెనిన్ బాబు ఒక ప్రకటనలో శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన తెలుపుతూ కటారుకొండ గ్రామానికి ఉపాధి హామీ పథకం కింద 39 లక్షలు సీసీ రోడ్ల నిర్మాణం కొరకు నిధులు మంజూర అయినాయి అన్నారు. గ్రామ అభివృద్ధి చేసేందుకు సీసీ రోడ్ల నిర్మాణ పనులు చేపట్టేందుకు శంకు స్థాపన చేయడానికి ఎమ్మెల్యే వస్తున్నట్లు ఆయన తెలిపారు. మల్యాల స్టేషన్ నుంచి ఆలం కొండకు వెళ్లే మెయిన్ రోడ్డు నుండి గ్రామ సచివాలయం వరకు, గ్రామ బీసీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యేతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి బి.గిడ్డయ్య, పత్తికొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ నబిసాహెబ్, టీడీపీ సీనియర్ నాయకులు మర్రి శ్రీరాములు మండల అధికారులు హాజరవుతారన్నారు. గ్రామ అభివృద్ధి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామస్తులకు ఆయన తెలిపారు.

20 లక్షల ఉద్యోగాల ఊసేది

విశాలాంధ్ర - ఎమ్మిగనూరు: ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.60 లక్షల ఉద్యోగాల్లో కేవలం 16 వేల డీఎస్సీ ఉద్యోగాలకే పరిమిత మయ్యాయని, ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న 2.60 లక్షల ఉద్యోగాలపై శ్వేత పత్రం విడుదల చేయాలి అని ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజీవ్ డిమాండ్ చేశారు. పట్టణంలోని 8వ వార్డులో శాఖా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ఏఐవైఎఫ్ నాయకులు జి.చిన్న అధ్యక్షత జరిగింది. రాజీవ్ మాట్లాడుతూ ఈ కూటమి ప్రభుత్వానికి ఏయే ప్రభుత్వ శాఖల్లో ఏయే ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయనే అంశంపై స్పష్టత లేదన్నారు. యువత డిగ్రీలను పూర్తి చేసుకుని కూలి పనులు చేసుకునే పరిస్థితి రాష్ట్రంలో దాపరించిందన్నారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల్లో భాగంగా ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఏఐవైఎఫ్ 8వ వార్డు నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షులుగా రాహుల్, ఉపాధ్యక్షులు సంతోష్ జీవన్, కార్యదర్శిగా జి.చిన్న, సహాయ కార్యదర్శి నవీన్, ఆర్గనైజింగ్ కార్యదర్శి తారక్, 9 మంది శాఖ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రేమ వ్యవహారంలో దంపతులపై దాడి



విశాలాంధ్ర - ఎమ్మిగనూరు రూరల్: ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం పెద్ద కడబూరు మండలం హనుమా పురం గ్రామానికి చెందిన బోయ రాఘవేంద్ర, బోయ ఉష అను దంపతులపై దాడి జరుగగా, స్థానికుల సహాయంతో ఎమ్మిగనూరు ప్రభుత్వంలో చికిత్స పొందారు. అనంతరం పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేసి తమ గ్రామంలోని చెందిన అదే వర్గానికి చెందిన కొందరు వ్యక్తులు తమపై దాడి చేసి, తీవ్ర గాయాలు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాఘవేంద్రకు తమ్ముడు ఆంజనేయ అనే యువకుడు అదే గ్రామానికి చెందిన యువతితో ప్రేమ వ్యవ హారం జరిగిందని, దీంతో అమ్మాయి బంధువులు పెద్దల సమక్షంలో పంచాయతీ నిర్వహించి, ప్రేమికుల పెళ్లికి సమతం తెలియజేసి, అమ్మాయి భవిష్యత్తు కోసం రాఘవేంద్రకు వచ్చే ఆస్తిలో ఇరువురు రిజిస్ట్రేషన్ చేయించాలని, రూ.5 లక్షల డిపాజిట్ చేయాలని తీర్మానం చేసుకుని, అగ్రిమెంట్ రాసుకున్నామన్నారు. ఏమైందో కానీ, ఇప్పటికే పలుమార్లు తమపై చెప్పుకోలేని విధంగా దూషిస్తూ శుక్రవారం తమ తమ్ముడు ఊర్లో లేనప్పుడు, తాను పొలం పనులకు వెళ్ళగా, తన భార్య బోయ ఉషపై కొంతమంది వ్యక్తులు తీవ్రంగా దాడి చేసి, గాయపరి చారన్నారు. తమకు తమ గ్రామంలో యువతి బంధు వులు నుంచి ప్రాణహాని ఉందని, తమను కాపాడాలని ప్రభుత్వానికి విన్నవించుకున్నారు.

బీఈడీ కళాశాలలకు వత్తాసు పలుకుతున్న రిజిస్ట్రార్‌ను తొలగించాలి

విశాలాంధ్ర - కర్నూలు ఎడ్యుకేషన్ : రాయలసీమ యూనివర్సిటీ బీఈడీ కళాశాలలకు వత్తాసు పలుకుతూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడు తున్న యూనివర్సిటీ రిజిస్ట్రార్ ను తక్షణమే పదవి నుండి తొలగించాలని ఏఐఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి ఎస్.నాగార్జున, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్, ఆర్‌పీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు నాగరాజు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక యూనివర్సిటీలో పత్రికా విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాయలసీమ యూనివర్సిటీలో రోజురోజుకు అవినీతికి అధికారులే తెర లేపుతున్నారని విమర్శించారు. బీఈడీ కళాశాలలపై ఆందోళనలు నిర్వహించిన, అధికారులకు వినతి పత్రాలు సమర్పించిన ఏమాత్రం చలనం లేదన్నారు. వర్సిటీ రిజిస్ట్రార్, ఉన్నతాధికారుల అండ, దండలు తమకు ఉందంటూ ఎవరు ఏదైనా చేసుకోవచ్చని స్వేచ్ఛగా ప్రభుత్వ నిబంధనలను కాలరాస్తూ, విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యూనివర్సిటీ విషయాల్లో అనేక వివాదాలకు రిజిస్ట్రార్ నిలయంగా మారారన్నారు. రూసా నిధులలో అవకతవకలకు పాల్పడ్డారని ఆరోపించారు. రిజిస్ట్రార్ నూతన నియామకం జరిగిన, తదుపరి ఉత్తర్వుల మేరకు కొనసాగిన, సంవత్సరం కాలం పాటు పొడగించిన ఉత్తర్వులను బహిర్గతం చేయాలని, వాటిని యూనివర్సిటీ అన్ని విభాగాలకు సర్క్యులర్ రూపంలో పంపించాలనే నిబంధనలు ఉన్నప్పటికీ, అవన్నీ రహస్య విషయాలంటూ మాట దాటేస్తున్నారని అన్నారు. స్థానికులకే రిజిస్ట్రార్ పదవిని కేటాయిస్తే, యూనివర్సిటీ స్థానిక సమస్యలతో పాటు, ఇతర అంశాల పైన స్పష్టమైన అవగాహనతో ముందుకు సాగేందుకు వీలుంటుందన్నారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్, ఏఐఎస్ఏ, ఆర్‌పీఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు ఆలీ, కిరణ్, మహేష్, మహమ్మద్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

దేవస్థానాన్ని అన్ని విధానాలుగా అభివృద్ధి చేస్తాం

విశాలాంధ్ర -ఆలూరు: ప్రసిద్ధ పవిత్ర క్షేత్రం దేవరగట్టు మాల మల్లేశ్వర స్వామి దేవస్థానం అభివృద్ధికి కొత్త అధ్యాయం ప్రారంభమైంది. ఈ దేవస్థానానికి కొత్తగా నియమితులైన చైర్మన్ వీర నాగప్ప, వైస్ చైర్మన్ నాయక్, శుక్రవారం దేవరగట్టులో ఘనంగా ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి టీడీపీ నియోజకవర్గ ఇంచార్జీ వైకుంఠం జ్యోతి ఆధ్వర్యం వహించగా, పెద్ద సంఖ్యలో భక్తులు, గ్రామ ప్రజలు, పార్టీ కార్యకర్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ ఈ దేవస్థానం అభివృద్ధి కోసం ప్రజల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకొని వీర నాగప్పను చైర్మన్‌గా నియమించామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు వైకుంఠం ప్రసాద్, వైస్ చైర్మన్ నాయక్, బెంగళూరు కిషోర్, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొని, గ్రామ సర్పంచులు, టీడీపీ నాయకులు, భక్తులు పాల్గొని, చైర్మన్ వీర నాగప్పకు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రైవేటీకరణను నిరసిస్తూ కోటి సంతకాల కార్యక్రమం

విశాలాంధ్ర - సి.బెళగల్: ప్రభుత్వం మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్ర మాన్ని చేపట్టారు. శుక్రవారం మండల పరిధిలోని పోలకల్ గ్రామంలో రాష్ట్ర ఎగ్జిక్యూ టీవ్ కౌన్సిల్ మెంబర్ మాజీ చైర్మన్ కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్లహర్షవర్ధన్ రెడ్డి, ఇంచార్జీ డాక్టర్ ఆది మూలపు సతీష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరణ చేయ డాన్ని నిరసిస్తూ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మె ల్యే, సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ మణిగాంధీ, మండల కన్వీనర్ సోమ శేఖర్ రెడ్డి, ఎంపీపీ బొంతల మునెప్ప, అధికార ప్రతినిధి ప్రభాకర్ రెడ్డి, రైతు విభా గం కోడుమూరు అధ్యక్షులు నరసింహులు, యువజన విభాగం జిల్లా కార్యదర్శి పులిరాజు తదితరులు పాల్గొన్నారు.

రైతులకు తప్పని తిప్పలు

విశాలాంధ్ర-ఆదోని రూరల్: ప్రస్తుతం పెరిగిన ఖర్చులతో వ్యవసాయం భారంగా మారింది. పత్తి వచ్చిన దిగుడులకు కనీసం ప్రభుత్వం మద్దతు ధర కల్పిస్తుందని ఆశించిన రైతులకు నిరాశగానే మిగులుతుంది. సీసీఐ మూడు రోజుల వ్యవధిలోనే సర్వర్ సమస్య తీవ్రతరం అవుతుంది. ఇలాంటి ఘటన రైతు సేవా కేంద్రంలో చోటుచేసుకుంది. మదిరి గ్రామంలో 7వేలు ఎకరాలు సాగు భూమి ఉన్నప్పటికీ రైతు సేవ కేంద్రానికి ఒకే ఒక్కరు గ్రామస్థాయి వ్యవసాయ సహాయకుడు అది ఇంచార్జీ ఉండడం పని కాస్త భారంగా మారింది. అనంతరం ఏపీ కౌలు రైతు సంగం జిల్లా సహాయ కార్యదర్శి మదిరి ఎల్లప్ప ఆధ్వర్యంలో రైతులు రైతు సేవ కార్యాలయంలో ఆందోళన నిర్వహించారు. ఎల్లప్ప మాట్లాడుతూ మదిరి గ్రామంలో ఉండే 7వేలు ఎకరాలకుగాను పనిచేస్తారని అదనంగా మరొకరిని నియమించాలని డిమాండ్ చేశారు. కపాస్ కిసాన్ యాప్ సంబంధం లేకుండా రైతు పండించిన ప్రతి పత్తిని కొనుగోలు చేయాలని కోరారు. రైతు సీసీఐకి దరఖాస్తు చేసుకున్న అప్లికేషన్స్ ఒక్కటి కూడా అప్లోడ్ కాకపోవడం సర్వర్ సమస్యతో రైతులు సతమతమవుతున్నారన్నారు.

కుటుంబ కలహాలతో సెల్ టవర్ ఎక్కిన యువకుడు

విశాలాంధ్ర - మంత్రాలయం: స్తానిక రామచంద్ర నగర్ కి చెందిన మోహన్ అనే యువకుడు కుటుంబ కలహాలతో సెల్ టవర్ ఎక్కాడు. గమనించిన స్థానికులు పోలీసులకు సమాచారం ఇవ్వగా సెల్ టవర్ దగ్గరకు చేరుకున్నారు. గతంలోను మోహన్ కుటుంబ కలహాలతో సెల్ టవర్ ఎక్కగా, పోలీసులు నచ్చజెప్పి కిందకు రప్పించారు. ఇది రెండోసారి కావడంతో పోలీసులు మోహన్‌కు. మైకులతో, సెల్ ఫోన్‌లతో సిగ్నల్ చేస్తూ కిందకు రమ్మని, సమస్యకు పరిష్కరిస్తామని నచ్చ చెప్పారు.

ముమ్మరంగా సాగుతున్న మరమ్మత్తు పనులు

విశాలాంధ్ర - ఆదోని : ఆదోని ప్రజల దాహార్తి తీర్చే బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ తాత్కాలిక మరమత్తు పనులు ముమ్మరంగా సాగుతున్నాయని డిప్యూటీ ఇంజనీర్ వెంకట చలపతి, రాజశేఖర్ రెడ్డి తెలిపారు. శుక్రవారం బసాపురం ఎస్ఎస్ ట్యాంకులో మూడు చోట్ల బండలు కిందికి జారిపోవడంతో రూ.1.20 కోట్లతో తాత్కాలిక మరమ్మత్తు పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రాబోవు వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని, పట్టణ ప్రజలను నీటి సరఫరాలో ఎలాంటి అంతరాయం చోటు చేసుకోకుండా ఉండేందుకు పనులను ముమ్మరంగా చేయడం జరుగుతుందని తెలిపారు. పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు రాత్రింపగళ్లు బసాపురం ఎస్ఎస్ ట్యాంక్ లో పనిచేయాల్సి వస్తుందని, డిసెంబర్ 15వ తేదీ నాటికి తాత్కాలిక మరమ్మత్తుల పనులను పూర్తిచేసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరిగిందని తెలిపారు.

కూల్ డ్రింక్స్ షాప్‌ను ప్రారంభించిన బి.విశ్వేశ్వ ర రెడ్డి

విశాలాంధ్ర - ఓర్వకల్లు: టీడీపీ గ్రామ బూత్ కన్వీనర్ అబ్దుల్ మాలిక్ ఆహ్వానం మేరకు నన్నూరులో తన నూతన కూల్ డ్రింక్స్ షాప్ ప్రారంభోత్సవం చేసిన టీడీపీ గ్రామ నాయకులు బోయినపల్లి విశ్వేశ్వర రెడ్డి, పాణ్యం బీసీ సెల్ ఉపాధ్యక్షులు తలారి విజేయుడు, మాజీ మండల కోఆప్షన్ సభ్యులు ఎస్.షంషుద్దీన్, కస్టర్ కోకన్వీనర్ ఎస్.ఖజామియ్య, పాణ్యం మైనారిటీ సెల్ కార్యదర్శి ఎస్.సర్కార్ హుస్సేన్ తెలుగు దేశం పార్టీ గ్రామ అధ్యక్షులు రెడ్డి మనోహర్ రెడ్డి, పార్టీ ఉపాధ్యక్షులు శ్రీపతి బుజ్జప్ప, పార్టీ నాయకులు పట్టెల మోహన్, శ్రీరాములు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలి

విశాలాంధ్ర- వెల్దుర్తి : పట్టణంలో అర్హులైన పేద వాళ్లకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలని మండల సీపీఐ కార్యదర్శి టి.కృష్ణ కోరారు. శుక్రవారం స్థానిక సీపీఐ కార్యాలయంలో మండల సీపీఐ కార్యదర్శి టి.కృష్ణ, చిన్న వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు రామాంజనేయులు ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరఖాస్తు చేసిన ప్రతి పేద వాళ్లకు గ్రామాల్లో మూడు సెంట్ల స్థలం, పట్టణంలో రెండు సెంట్ల స్థలం సెంట్లుఇవ్వాలన్నారు. ఎలాంటి రాజకీయ జోక్యం లేకుండా గ్రామాల్లో పట్టణాలలో అర్హులైన పేద ప్రజలకు ఇళ్ల స్థలాలు పంపిణీ చేయాలన్నారు. గృహ నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని కోరారు. సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి చిన్నమాదులు, అనీలు, సీపీఐ మండల నాయకులు శివ, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలకు గూడూరు జట్టు

విశాలాంధ్ర - గూడూరు: పట్టణం జిల్లా పరిషత్ ఉన్నత బాలికల పాఠశాల విద్యార్థునిల జట్టు రాష్ట్రస్థాయి వాలీబాల్ పోటీలలో పాల్గొంటున్నట్లు శుక్రవారం పాఠశాల హెచ్ఎం హుస్సేన్ తెలిపారు. నేడు, రేపు తూర్పుగోదావరి జిల్లా కోవూరులో జరిగే రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీల్లో పాల్గొని, విద్యార్థినిలు ఉత్తమ ప్రతిభ చాటి గూడూరుకు మంచి గుర్తింపు తేవాలని క్రీడా బాలికలకు సూచించారు. ప్రతి విద్యార్థి చదువుతోపాటు క్రీడల్లో రానిస్తే శారీరక దృఢత్వం, మానసిక ఉల్లాసం దోహదం పడుతుందని వ్యాయామ ఉపాధ్యాయుడు సుధాకర్, హుకుం సింగ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ ముస్లిం మైనార్టీ టిడిపి అధ్యక్షులు సులేమాన్, జిల్లా స్పోర్ట్ అథారిటీ వాల్బాల్ శిక్షకుడు రవి తదితరులు పాల్గొన్నారు.

కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-పత్తికొండ: బాలికల వసతి గృహానికి కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి శివ డిమాండ్ చేశారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ నాయకులు బాలికల వసతి గృహాన్ని సందర్శించి విద్యార్థినీలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాలికల వసతి గృహం శిథిలావస్థకు చేరుకుందని, కాంపౌండ్ వాల్ లేకపోవడంతో రాత్రి వేళల్లో మందు బాబులు మద్యం తాగేందుకు వసతి గృహ పరిసర ప్రాంతాల్లో తిరగడం వలన విద్యార్థినీలు భయాందోళనలకు గురవు తున్నారన్నారు. అధికారులు స్పందించి తక్షణమే బాలికల వసతి గృహానికి మరమ్మతులు చేపట్టి, కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు రంగస్వామి, బాబు పాల్గొన్నారు.

దహన సంస్కారాలకు రూ.25 వేలు అందజేత

విశాలాంధ్ర- చిప్పగిరి: గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ చిప్పగిరి గ్రామానికి చెందిన గ్రామ సేవకుడు భీమన్న (69) మృతి చెందిన విషయం తెలిసినదే. శుక్రవారం మండల ఇన్చార్జి తహసీల్దార్ ఇజాజ్ అహ్మద్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీత, రెవెన్యూ సీనియర్ అసిస్టెంట్ రామాంజనేయులు, రెవెన్యూ సిబ్బందితో కలిసి చిప్పగిరి గ్రామ సేవకుడు భీమన్న మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. గ్రామ సేవకుడు భీమన్న దాన సంస్కరణల కోసం రెవెన్యూ తరఫున రూ.25 వేలును మృతిని భార్య గౌరమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా ఇన్చార్జి తాసిల్దార్ ఇజాజ్ అహ్మద్ మాట్లాడుతూ చిప్పగిరి గ్రామానికి చెందిన భీమన్న గ్రామ సేవకుడుగా ఎనలేని సేవలు అందించారని, గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ కోలుకోలేక భీమన్న మృతి చెందాడన్నారు. మృతుని కుటుంబానికి రెవెన్యూ ఎల్లవేళల అండగా ఉంటూ ఎలాంటి కష్టాలు రాకుండా చూసుకుంటామన్నారు. కార్యక్రమంలో రెవెన్యూ కార్యదర్శిలు గోవిందప్ప, మల్లికార్జున, చందు నాయక్, గ్రామ సేవకులు తదితరులు పాల్గొన్నారు.

మరిన్ని వార్తలు E-PAPERలో...

విశాలాంధ్ర కర్నూలు/నంద్యాల
www.visalaandra.com
కర్నూలు, శనివారం 01, నవంబరు 2025

నేడు సీఎం చేతుల మీదుగా సీఐ రాముకు గౌరవ సత్కారం

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్: ఆత్మకూరు టౌన్ సీఐ రాము మోందా తుఫాన్ సందర్భంగా తన విధుల పట్ల చూపిన అంకితభావం అభినందనీయం రాత్రింబవళ్ళు శ్రమ తుఫాను మూడు రోజుల పాటు ఏకధాటిగా వర్షాలు కురిపించినప్పటికీ, సీఐ రాము రాత్రనకా పగలనకా కష్టపడి పనిచేశారు. ఇది కేవలం విధి నిర్వహణే కాకుండా, ప్రజల భద్రత పట్ల ఆయనకున్న అధిక బాధ్యతా భావాన్ని సూచిస్తుంది. ముందస్తు అప్రమత్తత, భారీ వర్షాల కారణంగా సిద్దాపురం చెరువు, భవనాసి నది ఉప్పొంగే ప్రమాదం ఉందని గుర్తించి, ఆయన తన పరిధిలోని ప్రజలందరినీ ముందుగానే అప్రమత్తం చేశారు. సరైన సమయంలో ఈ సమాచారం అందించడం వల్ల పెను ప్రమాదాలు తప్పాయి. ట్రాఫిక్ నియంత్రణ, భద్రత, వరదనీరు ప్రవహించే ప్రాంతాలలో వాహనదారులను, చుట్టుపక్క ప్రాంతాల నివాసితులను అప్రమత్తం చేయడంలో, ప్రత్యామ్నాయ మార్గాలను సూచించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారు. ఇది ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా, వారి ప్రాణాలకు ఎటువంటి ముప్పు వాటిల్లకుండా చూడడంలో కీలకమైంది. మానవత్వంతో కూడిన సేవ వరదల వల్ల అత్యవసర పరిస్థితులు ఎదుర్కొనే ప్రజలకు సహాయం చేయడానికి, సురక్షిత ప్రాంతాలకు తరలించడానికి ఆయన నిరంతరం తన బృందంతో పాటు అందుబాటులో ఉండి, పోలీస్ వ్యవస్థపై ప్రజలకు నమ్మకాన్ని పెంచారు. ఇలాంటి విపత్కర పరిస్థితులలో సీఐ రాము చూపిన నిస్వార్థ సేవ, తక్షణ స్పందన, సమర్థవంతమైన నిర్వహణను గుర్తించిన ఆంధ్ర రాష్ట్ర సీఎంఓ కార్యాలయం, ఆయనకు సీఎం చంద్రబాబు చేతుల మీదుగా గౌరవ సత్కారం చేయాలని నిర్ణయించడం, ఆయన శ్రమకు దక్కిన నిజమైన గుర్తింపు దక్కింది.

నాపరాయి పరిశ్రమ సమస్యల పరిష్కారానికి కృషి : మంత్రి బీసీ

విశాలాంధ్ర – కొలిమిగుండ్ల : నాపరాయి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని రాష్ట్ర రహదారులు భవనాల శాఖ మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి తెలిపారు. త్వరలోనే సంబంధిత గనుల శాఖ మంత్రిని కలిసి నాపరాయి పరిశ్రమ ఎదుర్కొంటున్న సమస్యలను తెలిపి తగిన పరిష్కారం చూపిస్తామన్నారు. శుక్రవారం మండలంలోని బెలుం గుహల వద్ద కార్యకర్తల సమావేశానికి విచ్చేసిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డిని మండలంలోని గనుల యజమానులు, అనంతపురం జిల్లా తాడపత్రి పట్టణ పరిసర ప్రాంతంలోని పాలిష్ ఫ్యాక్టరీల యజమానులు కార్మికులు కూలీలు కలిశారు. నాపరాయిపై రాయల్టీ వసుల్లను ప్రైవేట్ సంస్థకు అప్పగింతతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తమ నష్టాలను కష్టాలను వారు మంత్రికి విన్నవించారు. రాయల్టీ వసూళ్లపై టెండర్ దక్కించుకున్న సుధాకర్ సంస్థ అక్టోబర్ నెల ప్రారంభం నుండిఎక్కడికక్కడ చెక్ పోస్టులను ఏర్పాటు చేయడంతో తమ కష్టాలు మరింతగా పెరిగాయని తెలిపారు. నష్టాల బాటలో ఉన్న నాపరాయి పరిశ్రమను ఆదుకోవలసిన ప్రభుత్వం ప్రైవేట్ సంస్థకు అప్పగించడంతో తమ పరిస్థితి పెన్నంలో నుండి పొయ్యిలోకి పడినట్లు అయిందన్నారు. నాపరాళ్లు అమ్ముడు పోక, విద్యుత్ ఛార్జీలు, కూలీల కష్టాలతో గత మూడేళ్ల నుండి చాలామంది పాలిష్ ఫ్యాక్టరీ యజమానులు నష్టాలతో ఫ్యాక్టరీలను వదిలేసి మరోరరంగంలోకి మారిపోయారని తెలిపారు. దాదాపు ఐదేళ్ల కిందట తాడపత్రి చుట్టుపక్కల దాదాపు 1600 పాలిష్ ఫ్యాక్టరీలు ఉండేవని, నష్టాలతో నేడు 800 పాలిష్ ఫ్యాక్టరీలు మాత్రమే ఉన్నాయని తెలిపారు.ట్రాక్టర్ నాపరాలకు రూ.600ల రాయల్టీ చెల్లించి సరఫరా జరిగేదని, ప్రవేట్ సంస్థకు అప్పగించడంతో నేడు రూ.1200లు చెల్లించాల్సి వస్తున్నదని, అంతేకాక టన్నుకు రూ.220ల అంటూ మరో ప్రచారం జరుగుతున్నదని మంత్రికి తెలిపారు. వారి కష్టాలను తెలుసుకున్న మంత్రి బీసి త్వరలోనే సంబంధిత మంత్రిని కలిసి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఖనిజాలపై రాయల్టీ వసూళ్లపై టెండర్ తగ్గించుకున్న సుధాకర్ ప్రైవేట్ సంస్థ యజమాన్యంతో మాట్లాడి సమస్యకు పరిష్కారం చూపిస్తామన్నారు. నాపరాయి గనుల మీద ఆధారపడిన గనుల యజమానులు కూలీలు ఎవరు ఆందోళన చెందవద్దని మంత్రి తెలిపారు. మంత్రిని కలిసిన వారిలో తాడపత్రి పాలిష్ ఫ్యాక్టరీ అసోసియేషన్ నాయకులు కృష్ణారెడ్డి, బాలవెంకట రెడ్డి, మండల గనుల యజమానులు కార్మికులు ఉన్నారు.

శ్రీ పెద్ద లక్ష్మమ్మ అవ్వకు పట్టు వస్త్రాలు సమర్పణ

విశాలాంధ్ర – పెద్దకడబూరు : మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామంలో వెలసిన శ్రీశ్రీశ్రీ పెద్ద లక్ష్మమ్మ దేవి, చిన్న లక్ష్మమ్మ దేవికి విశ్వాసు నామ సంవత్సరం కార్తీక మాసం శుక్లపక్షం సందర్భంగా శుక్రవారం ఆదోని పట్టణానికి చెందిన మంగళి వరలక్ష్మి పట్టు వస్త్రాలు, ఒడి బియ్యం సమర్పించారు. ఆలయ పూజారి నరసింహాచారి అమ్మవారికి జలాభిషేకము చేసి పట్టు వస్త్రాలు సమర్పించారు. ధూప దీప నైవేద్యములతో అమ్మవారిని పూజించి మహా మంగళ హారతి గావించి భక్తులకు అమ్మవారి నైవేద్యములు అందజేశారు.

ఘనంగా సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి

విశాలాంధ్ర – కర్నూలు సిటీ: నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, యునైటెడ్ కన్‌జూమర్ ప్రొటెక్షన్అండ్ లీగల్ రైట్స్ ఫౌండేషన్, లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూలు మెల్విన్ జోన్స్, నైస్ స్వచ్ఛంద సేవా సంస్థ సంయుక్తంగా జాతీయ ఐక్యత దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం నైస్ కంప్యూటర్స్ కార్యాలయంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు. నేషనల్ సోషల్ జస్టిస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ఆల్ ఇండియా జనరల్ సెక్రెటరీ లయన్ డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ సర్దార్ వల్ల భాయ్ పటేల్ చిత్రపటానికి పూలమాలను ఘనంగా నివాళులర్పించారు. లయన్స్ క్లబ్ ఆఫ్ కర్నూల్ మెల్విన్ జోన్స్ సభ్యు లు, లక్ష్మీ ఎడ్యుకేషన్ సొసైటీ అధ్యక్షురాలు లయన్ రాయపాటి నాగలక్ష్మి పాల్గొన్నారు.

సమైక్యతా సూత్రమే విజయ సోపానం

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: విద్యార్థులు దేశభక్తి, ఐక్యతా భావంతో ముందుకెళ్లాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎం.ఇందిరా శాంతి అన్నారు. స్థానిక క్లస్టర్ యూనివర్సిటీ పరిధిలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉక్కుమనిషి సర్దార్ వల్లబాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా రాష్ట్రీయ ఎక్తా దివస్‌ను, స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధి వర్ధంతి కార్యక్రమాలను కళాశాల ప్రిన్సిపాల్ డా ఎం.ఇందిరా శాంతి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, జె.హేమంత్, డా.నాగన్న, డా.మాదన్న, డా.ఫక్రున్నిసా బేగం, డా.వి.వింధ్య వాసినీ దేవి, డా.సోమశేఖర్, డా.సుజాత, డా.జాఫరున్నిసా, డా.కృష్ణా రెడ్డి, జి.శ్రీనివాస్, శశికళ తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ ఆధ్వర్యంలో నీటి తొలగింపు చర్యలు

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : మండలంలోని బాచేపల్లె తండా గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో శుక్రవారం వర్షపు నీటిని తొలగించే కార్యక్రమాన్ని చేపట్టారు. మూడు రోజులుగా కురిసిన భారీ వర్షాలతో పాఠశాల ఆవరణంలో వర్షపు నీరు చేరింది. దీంతో విద్యార్థులు పాఠశాలలోకి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న తహసీల్దార్ జ్యోతి రత్నకుమారి, ఎంపీడీవో నూర్జహాన్, మండల టీడీపీ కన్వీనర్ శీలం హరికుమార్ రెడ్డిలు సిబ్బందితో మోటార్లను ఏర్పాటు చేసి, వర్షపు నీటిని తొలగిం చారు. దీంతో తాండా వాసులు అధికారులు, టీడీపీ కన్వీనర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థినికి అభినందనలు

విశాలాంధ్ర – ఆదోని రూరల్: అసెంబ్లీలో పాల్గొనేందుకు ఎంపికైన విద్యార్థిని వంశీతను నెహ్రూ మెమోరియల్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఫయాజుద్దీన్, ఉపాధ్యాయులు రాజా సతీష్, రమేష్ నాయుడు, నాగేశ్వర్ నాయుడు, జగన్మోహన్ రావు తదితరులు హర్షం వ్యక్తం చేశారు. ఈనెల 26 నుంచి జరుగుతున్న రాజ్యాంగ దినోత్సవం వేడుకలలో భాగంగా ఆదోని నియోజకవర్గ స్థాయి వ్యాసరచన వకృత్వం క్విజ్ పోటీలు పట్టణంలో నెహ్రూ మెరియల్ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి ఆధ్వర్యంలో జరిగాయి. జరిగిన వ్యాసరచన వకృత్వం క్విజ్ పోటీలలో ప్రతి పాఠశాల నుంచి ముగ్గురు విద్యార్థులను మండల స్థాయిలో ఎంపిక చేసి నిర్వహించడం జరిగింది. అనంతరం ఎంపికైన విద్యార్థిని అభినందిస్తూ మరెన్నో విజయాలు సాధించి, పాఠశాలకు ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

శర వేగంగా రోడ్డు పనులు ప్రారంభం

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : నంద్యాల టౌన్ స్థానిక 38వ వార్డు వైఎస్సార్ నగర్ నందు రాష్ట్ర న్యాయ, మైనార్టీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ భూమిపూజ చేసిన పదిరోజుల లోపే శరవేగంగా రోడ్డు పనులు ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ ఇంచార్జి బుగ్గరాముడు మాట్లాడుతూ గతంలో ఎన్నడు లేని విధంగా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంన్నర కాలంలోనే దాదాపుగా వార్డు నందు రూ.3 కోట్లతో రోడ్లు, కాలువల పనులు పూర్తి చేసిన ఘనత కేవలం ఒక కూటమి ప్రభుత్వానికే సాధ్యమన్నారు. అంతేకాక మరలా రూ.25 లక్షలతో నూతన సీసీ రోడ్డు ప్రారంభించడం జరిగిందని, మంత్రి ఫరూక్, వారి కుమారులు ఫిరోజ్, ఫయాజ్ ఆధ్వర్యంలో వార్డు మరింత అభివృద్ధి బాటలో ముందుకు సాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు తాటికొండ మహేష్ బాబు, వడ్డే నాగేంద్ర, హిమామ్ హుస్సేన్, చిన్న రాముడు, తేజ, మాబాష, కల్కి రాఘవేంద్ర, మల్లయ్య రామయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యక్తిగత ప్రశుభ్రతపై అవగాహన

విశాలాంధ్ర – నందికొట్కూరు: మండల పరిధిలోని కొణిదెల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ శివగౌరి ఆధ్వర్యంలో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థులకు వ్యక్తిగత పరిశుభ్రత అంటు వ్యాధులు వర్షాల ద్వారా వచ్చే వ్యాధుల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ముఖ్యంగా హ్యాండ్ వాష్, పౌష్టికాహారంపై ప్రత్యేక శిక్షణ కల్పించారు. విద్యార్థులు నందికొట్కూరు ప్రభుత్వ వైద్యశాలకు వెళ్లి వివిధ విభాగాలు వాటి పనితీరు వైద్యశాలలో వసతులు తెలుసుకున్నారు. వైద్యశాల సిబ్బంది భువనేశ్వరి విద్యార్థులకు దగ్గరుండి అన్ని విషయాలపై చక్కని అవగాహన కల్పించడంతో ఆమెను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాఠశాల హెల్త్ ఒకేషనల్ టీచర్ షకీరా, నర్సు లక్ష్మి, ఆశ వర్కర్ సావిత్రి తదితరులు పాల్గొన్నారు.

రహదారి నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించండి

విశాలాంధ్ర – ఆళ్లగడ్డ : రహదారి భద్రత నియమాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలని జిల్లా జడ్జి అమ్మన్న రాజా పేర్కొన్నారు. శుక్రవారం ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ప్రజలకు డ్రగ్స్, పొగాకు ఉత్పత్తులపై, ట్రాఫిక్ నిబంధనలపై న్యాయశాఖ, పోలీస్ అధికారులు అవగాహన కల్పిస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. జిల్లా జడ్జి అమ్మన్న రాజా, సీనియర్ సివిల్ జడ్జి శైలజ, జూనియర్ సివిల్ జడ్జి భాస్కర్, డీఎస్పీ ప్రమోద్ ఆధ్వర్యంలో స్థానిక కోర్టు ఆవరణ నుండి నాలుగు రోడ్ల కూడలి వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ శివప్రసాద్, రూరల్ సీఐ మురళీధర్ రెడ్డి, టౌన్ సిఐ యుగంధర్, అపుస్మ డివిజన్ అధ్యక్షులు అమీర్ బాష, బార్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ శివరామిరెడ్డి, సీనియర్ న్యాయవాదులు సూర్య నారాయణ రెడ్డి, నీలకంఠేశ్వరం, రమణయ్య, రమాదేవి, వెంకటేశ్వర్లు, బాబా ఫక్రుద్దీన్, ఓబులేసు, గౌస్, వలిబాష తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ

విశాలాంధ్ర – ఆత్మకూరు టౌన్: నియోజకవర్గ ప్రజలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడు అండగా ఉంటుందని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీశైలం నియోజకవర్గానికి చెందిన 32 మంది లబ్దిదారులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూ రైన రూ.12,57,504 విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ది దారులకు ఆత్మకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర రెడ్డి పంపిణీ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని కొనియాడారు.

సీసీ రోడ్డు వేశారు.. నాణ్యత మరిచారు

విశాలాంధ్ర – కోవెలకుంట్ల: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో రూ.7లక్షలు వ్యయం చేసి సీసీ రోడ్డు వేశారు. అయితే ప్రారంభానికి ముందే సీసీ రోడ్డు పగుళ్లు ఇవ్వటం విమర్శలకు తావిస్తోంది. గత కొన్ని సంవత్సరాలుగా కోవెలకుంట్ల ఆర్టీసీ బస్టాండ్‌లో బస్సులు లోపలికి వెళ్లే మార్గంలో సీసీ రోడ్డు రహదారి గుంతలు పడి అధ్వాన్నంగా ఉండేది. ఆర్టీసీ బస్సులు లోపలికి వెళ్లాలంటే కుదుపులకు లోన డ్రైవర్లకు బస్సులు నడపడం కష్టంగా మారింది అటు ప్రయాణికులు సైతం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అయితే కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోని రహదారులు బాగు చేయటం మొదలుపెట్టింది. ఈ కోవలోనే కోవెలకుంట్ల బస్టాండ్‌లోనికి వెళ్లే రహదారి నిర్మాణానికి రూ.7లక్షల నిధులు మంజూరు చేసింది. అయితే పనులు దక్కించుకున్న కాంట్రాక్టర్ నిబంధనలకు తిలోదకాలు ఇచ్చి నాణ్యత మరిచాడు. నాణ్యతలేని కంకర , ఇసుక వాడటం తో పాటు పరిమాణం మేరకు సిమెంటు వాడక పోవడంతో సీసీ రోడ్డు వేసిన కొద్ది రోజులకే పగుళ్లు ఇచ్చి బీటలు వారింది. దీంతో రోడ్డు నిర్మాణంలో నాణ్యత ఏమాత్రం ఉందో చూసిన వారికి ఇట్టే అర్థమవుతుంది. అయితే అధికారులు వారు చేసిన తప్పులు కప్పిపుచ్చుకునేందుకు రోడ్డు పగుళ్ల ఇచ్చిన చోట మరమ్మతులు చేసి మమ అనిపించారు.

ఆర్టీసీ బస్టాండ్ లో సీసీ రోడ్డు నిర్మాణ దశలో నాణ్యత పాటించక పోవడంపై సంబంధించిన అధికారులను విశాలాంధ్ర ప్రశ్నించగా ఇంజనీరింగ్ నిపుణులు మీరా మేమా అంటూ ఎదురు ప్రశ్నించడం కొసమెరుపు. నాణ్యత మరిచి సిసి రోడ్డు నిర్మించి ప్రారంభానికి ముందే బీటలు వాడడం పై అధికారులు సమాధానం చెప్పాలని ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు.

పటేల్ జీవితాన్ని యువత స్ఫూర్తిగా తీసుకోవాలి

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : జిల్లా పోలీసు కార్యాలయం నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి వేడుకలను నంద్యాల జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఎస్పీ ఆయన చిత్రా పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సంధర్భంగా అమరవీరుల త్యాగాలను స్మరిస్తూ జాతీయ సమైక్యతను చాటుతూ నంద్యాల జిల్లా పోలీసులు ఎస్పీజీ గ్రౌండ్ నందు సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా సుమారు 250 మంది విధ్యార్థిని విద్యార్థులు, పోలీసు అధికారులు, సిబ్బందితో ఐక్యతా పరుగు నంద్యాల పోలీసులు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ ముఖ్య అతిథిగా హాజరై ర్యాలీలో పాల్గొన్న విద్యార్థినీ విద్యార్థులు, పోలీస్ అధికారులతో జాతీయ సమైక్యత పరుగు సందర్భంగా ప్రతిజ్ఞ చేయించారు. నంద్యాల సబ్ డివిజన్ ఎఎస్పీ ఎం.జావళి, స్పెషల్ బ్రాంచ్ డిఎస్పి శ్రీనివాసరెడ్డి, ఎఆర్ డిఎస్పీ శ్రీనివాసరావు, ఇన్స్పెక్టర్లు కంబగిరి రాముడు, ఈశ్వరయ్య, అస్రర్ భాష, మంజునాథ్, సురేష్ బాబు, సబ్ ఇన్స్పెక్టర్లు ఔత్సాహికులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పులుల సంరక్షణకు అత్యంత ప్రాధాన్యత

విశాలాంధ్ర – రుద్రవరం: ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ (ఎఫ్‌డి పీటీ)గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి. విజయ్ కుమార్ మొట్టమొదటిసారిగా రుద్రవరం రేంజ్‌లో పర్యటించారు. రుద్రవరం పరిధిలో ఉన్న పరిస్థితులను, అటవీ సంరక్షణ చర్యలను సమీక్షించేందుకు ఆయన పర్యటన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన రుద్రవరం, ఇతర వర్క్ సీయర్ అధికారులతో కలిసి రుద్రవరం పరిధిలోని పనులు, అహోబిలం వైపు గల ప్రాంతాలలో అటవీ సంరక్షణ తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రుద్రవరం రేంజ్ చాలా ఏళ్లుగా నల్లమల అడవులలో ఎర్రచందనం కలిగిన ఏరియాలలో ఒకే ఒక్క రేంజ్ అని, మంచి వన్యప్రాణుల ఆవాసాలు ఉన్న ప్రదేశమన్నారు. రుద్రవరం వంటి ప్రదేశాలలో ప్రొటెక్షన్ మెరుగుపరచాలని, దీనికోసం క్షేత్రస్థాయి అధికారుల నుండి డిప్యూటీ డైరెక్టర్ వరకు అందరినీ సమన్వయం చేయాలని తెలిపారు. అడవిపై దాడి చేసి, పోచింగ్ చేసి, జంతువులను చంపడం వంటి కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోచింగ్‌ను అరికట్టడానికి టెక్నాలజీని, డ్రోన్‌లను ఉపయోగించనున్నట్లు, కొత్త టెక్నాలజీతో పాటు ఇంటెలిజెన్స్‌ను పెంచనున్నట్లు తెలిపారు. ఆయన వెంట సబ్ డీఎఫ్ఓ శ్రీనివాసరెడ్డి, రేంజ్ ఆఫీసర్ ముర్తుజావలి ఫారెస్ట్ సిబ్బంది ఉన్నారు.

మానవత్వం చాటుకున్న పశు వైద్య సిబ్బంది

విశాలాంధ్ర – చాగలమర్రి : పట్టణంలోని శెట్టివీడు రస్తాలోని ఎంపీపీ రామిశెట్టి వీరభద్రుడు ఇంటి సమీపంలో దేవునికి వదిలిన ఒక ఆవు ప్రసవ వేదనతో శుక్రవారం నరక యాతన పడుతోంది. ఇది గమనించిన సింగిల్ విండో మాజీ డైరెక్టర్ శ్రీనివాసులు విషయాన్ని స్థానిక పశు వైద్య సహాయ సంచాలకులు వరప్రసాద్ కు సమాచారం అందించాడు. తక్షణమే తమ సిబ్బందిని అక్కడకి పంపించారు. సుమారు గంట పాటు శ్రమించి పశువైద్య సిబ్బంది గర్భంలో అడ్డంగా తిరిగిన దూడను బయటకు తీసి సురక్షితంగా ప్రసవం చేసి ఉమ్మి నీరు అధికంగా తాగిన దూడకు చికిత్సలు చేసి ప్రాణం పోసి మానవత్వం చాటుకున్నారు. దీంతో ఏడీ వరప్రసాద్,పశువైద్య సిబ్బంది షజిలీ, మహబూబ్ బాష, నవీన్, ట్రైనీ ప్రభుప్రభులను ప్రజలు అభినందించారు.

సమన్వయంతో పని చేయాలి

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: నవంబరు 12న నిర్వహించనున్న రాయలసీమ విశ్వవిద్యాలయ నాల్గవ స్నాతకోత్సవ నిర్వహణకు అందరూ సమన్వయంతో పని చేయాలని వి.సి.ఆచార్య వి.వెంకట బసవరావు పిలుపు నిచ్చారు. స్నాతకోత్సవ ఏర్పాట్ల గురించి శుక్రవారం వి.సి.కాన్ఫరెన్సు హాలులో వివిధ కమిటీల కన్వీనర్లు, సభ్యులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. స్నాతకోత్సవ నిర్వహణలో ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా తగిన ప్రణాళికలను రూపొందించుకోవలసినదిగా అధికారులకు సూచించారు. ఈ సమీక్షా సమావేశంలో వర్సిటీ రెక్టార్ ఆచార్య ఎన్‌టీకే నాయక్, రిజిస్ట్రార్ డాక్టర్ బి.విజయకుమార్ నాయుడు, యూనివర్సిటీ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సి.వి.కృష్ణారెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఎన్.నరసింహులు, పరీక్షల విభాగ డీన్ ఆచార్య పి.వి.సుందరానంద్, రీసర్చ్ స్టడీస్ డైరెక్టర్ ఆచార్య సి.విశ్వనాథరెడ్డి, అకడమిక్ అఫైర్స్ డీన్ ఆచార్య ఆర్.భరత్ కుమార్, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్లుతో పాటు వివిధ విభాగాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

ప్రతిష్టలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించాలి

విశాలాంధ్ర – కర్నూలు వైద్యశాల: కర్నూలు మెడికల్ కాలేజీలో శుక్రవారం మధ్యాహ్నం ఫ్రెషర్స్ డే ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ ఉత్సవాలకు ముఖ్య అతిథిగా కర్నూలు మెడికల్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు మెడికల్ కాలేజీ మరియు కర్నూలు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సేవలు ప్రపంచవ్యాప్తంగా గుర్తుంచుకునేలా ఉండాలని వైద్యులందరికీ సూచించారు. రోగుల బాధలను, ఇబ్బందులను, సమస్యలను ఓపిగ్గా వినాలని అన్నారు. నూతనంగా వైద్య విద్యలో ప్రవేశించిన మొదటి సంవత్సరం 2025 బ్యాచ్ వైద్య విద్యార్థులకు 2023 బ్యాచ్ ఎంబీబీఎస్ సీనియర్ విద్యార్థులు విహాన్ 2025 పేరుతో ఫ్రెషర్స్ డే కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంఈ సూపరిన్డెంట్ డాక్టర్ వెంకటేశ్వర్లు, స్టేట్ కాన్సర్ ఇన్స్టిట్యూట్ డైరెక్టర్ డాక్టర్ ప్రకాష్, రీజినల్ ఐ హాస్పిటల్ సూపరిన్డెంట్ డాక్టర్ సత్యనారాయణ రెడ్డిలు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కోసం బైక్ ర్యాలీ

విశాలాంధ్ర – కర్నూలు ఎడ్యుకేషన్: జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షుడు, జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి, కార్యదర్శి బి.లీలా వెంకట శేషాద్రి ట్రాఫిక్ రూల్స్, డ్రంక్ అండ్ డ్రైవ్, మాదక ద్రవ్యల నిర్మూలనపై అవగాహన బైక్ ర్యాలీని నిర్వహించారు. ఈ బైక్ ర్యాలీ జిల్లా కోర్టు నందు గల న్యాయ సేవ సదన్ నుండి కొండారెడ్డి బురుజు వరకు కొనసాగింది. ఈ ర్యాలీలో కర్నూలు బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ హరినాథ్ చౌదరి, మొదటి అదనపు జిల్లా జడ్జ్ పి.కమలాదేవి, ఏడవ అదనపు జిల్లా జడ్జి వి.లక్ష్మీరాజ్యం, సీబీఐ కోర్టు జడ్జి ఎం.శోభారాణి, జూనియర్ సివిల్ జడ్జిలు సరోజినమ్మ, అనూష, కర్నూలు రీజినల్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ భరత్ చవాన్, కర్నూలు ఆర్టీసీ డిపో మేనేజర్ సుధారాణి, కర్నూల్ టౌన్ డీఎస్పీ బాబు ప్రసాద్, కర్నూలు టౌన్ ట్రాఫిక్ సీఐ మన్సు రుద్దీన్, దిశా సీఐ రామానాయుడు, లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ శివరాం, న్యాయవాదులు, పోలీసు సిబ్బంది, ప్యారా లీగల్ వాలంటర్స్ ఈ ర్యాలీలో పాల్గొన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణలో రాజీలేకుండా పని చేయండి

విశాలాంధ్ర బ్యూరో – నంద్యాల : రోడ్డుప్రమాదాలు, సైబర్ క్రైమ్ మొదలగు వాటిపై విస్తృత అవగాహన కల్పించాలని, శాంతి భద్రతల పరిరక్షణలో రాజీలేకుండా పని చేయండని జిల్లా ఎస్పీ సునీల్ సునీల్ షోరాణ్ పోలీస్ అధికారులకు ఆదేశించారు. నంద్యాల జిల్లా బొమ్మలసత్రం వద్ద గల జిల్లా పోలీస్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ నందు నంద్యాల సబ్ డివిజన్ పోలీసు అధికారులతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లాలో నేర నియంత్రణ శాంతిభద్రతల పరిరక్షణ కొరకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రాధాన్యత క్రమంలో వివరించారు. పెండింగ్ కేసులు వాటి స్థితిగతులను క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్వర్క్ సిస్టమ్ నందు అప్లోడ్ చేసిన వాటి ఆధారంగా సమీక్ష నిర్వహించారు. ప్రస్తుతం నమోదైన కేసుల్లో నిందితుల అరెస్టు, కేసుల దర్యాప్తు వాటి వివరాలు, పురోగతిపై ఆరా తీసి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి , నేరాల నియంత్రణతో పాటు నేరస్తులను పట్టుకోవాలని జిల్లా ఎస్పీ పలు సూచనలు చేశారు. ఈ సమావేశం నందు ఎస్పీతో పాటు ఎఎస్పీ

ఎం. జావళి, అడిషనల్ ఎస్పీ అడ్మిన్ యుగంధర్ బాబు, సబ్ డివిజన్ పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

పదవీ వీరమణ పొందిన ఎస్సైకు సన్మానం

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు: సుదీర్ఘకాలం పోలీసుశాఖలో పని చేసి పోలీసు అధికారులు పదవి వీరమణ పొందడం అభినందనీయమని కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ తెలిపారు. కర్నూలు కోర్టు మానిటరింగ్ సిస్టమ్‌లో పని చేస్తున్న ఎస్సై ఎ.మహబూబ్ బాష శుక్రవారం పదవి వీరమణ పొందారు. ఈ సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్సై ఎ.మహబూబ్ బాషను శాలువ, పూలమాలతో జిల్లా ఎస్పీ సత్కరించి, జ్ఞాపికను అందజేశారు.కుటుంబాలతో సంతోషంగా గడపాలని, పదవివీరమణ పొందిన తర్వాత ఏమైనా సమస్యలుంటే నేరుగా జిల్లా ఎస్పీని సంప్రదించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ హుస్సేన్ పీరా, జిల్లా పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు నాగరాజు, పదవి వీరమణ పొందిన ఎస్సై మహబూబ్ బాష కుటుంబ సభ్యులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

బారికేడ్లను బహూకరించిన కిమ్స్ హాస్పిటల్స్

విశాలాంధ్ర బ్యూరో – కర్నూలు : కర్నూలు జిల్లా ట్రాఫిక్ పోలీసుల విభాగానికి కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు 50కి పైగా బారికేడ్లను అందజేసింది. శుక్రవారం కొండారెడ్డి బురుజు వద్ద కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు, కర్నూలు ట్రాఫిక్ పోలీస్ వారి ఆధ్వర్యంలో ట్రాఫిక్ అవగాహనా కార్యక్రమంలో ఈ బారికేడ్లను జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్‌కి, కిమ్స్ హాస్పిటల్స్ కర్నూలు సీఓఓ డా.శేఫూరి సునీల్ అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ కర్నూలు పట్టణం మీదుగా, జాతీయ రహదారి వెళ్తుంది, పట్టణంలో అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ కంట్రోల్ చేయడానికి, ప్రమాదాలను తగ్గించడానికి బారికేడ్లు ఎంతగానే ఉపయోగపడతాయన్నారు. కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా ఈ బారికేడ్లను అందించినందుకు కిమ్స్ ఆస్పత్రి యాజమాన్యంకు అభినందనలు తెలియజేశారు.

పత్తి పంట నష్టపోయిన రైతులను ఆదుకుంటాం

విశాలాంధ్ర –ఆలూరు: మండలం అరికెర గ్రామాన్ని శుక్రవారం టీడీపీ నాయకురాలు వైకుంఠం జ్యోతి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె గ్రామంలోని పత్తి పంటలను పరిశీలించారు. ఇటీవల కురిసిన అధిక వర్షాల కారణంగా పత్తి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని, రైతులు భారీ నష్టాన్ని ఎదుర్కొన్నారని ఆమె తెలిపారు. రైతుల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకున్న వైకుంఠం జ్యోతి మాట్లాడుతూ తమ కూటమి ప్రభుత్వం రైతుల అండగా నిలుస్తుంది. వర్షాల కారణంగా నష్టపోయిన ప్రతి రైతు కుటుంబాన్ని ప్రభుత్వం పూర్తిగా ఆదుకుంటుంది. రైతుల కష్టాలు మాకు తెలుసు, ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇలాంటి నష్టాలను నివారించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటాం, అని భరోసా ఇచ్చారు. ఆమెతో పాటు పలువురు టీడీపీ నాయకులు, రైతు సంఘ ప్రతినిధులు, గ్రామస్థులు పాల్గొన్నారు. రైతులు తమ సమస్యలను ఆమెకు వివరించి తక్షణ సహాయం అందించాలని కోరారు. ఆమె వెంట జిల్లా టీడీపీ జిల్లా అధికారి ప్రతినిధి బెంగళూరు కిషోర్, కోసిగి శీను, బొగ్గుల ఈరన్న, కృష్ణ, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

సహకార సంస్థల బలోపేతానికి కృషి

విశాలాంధ్ర – కర్నూలు సిటీ: సహకార సంస్థల బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని కర్నూలు ఎంపీ బస్తిపాటి నాగరాజు తెలిపారు. కర్నూలు నగరంలోని పశు వైద్యశాలలో అంతర్జాతీయ సహకార సంవత్సరం సందర్భంగా జిల్లా సహకార మార్కెటింగ్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వర్క్ షాప్‌లో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా దేశ తొలి హోమ్ మంత్రి, తొలి ఉప ప్రధాని సర్దార్ వల్లభాయ్ పటేల్ 150వ జయంతి సందర్భంగా డీసీఎంఎస్ చైర్మన్ నాగేశ్వర రావు యాదవ్‌తో కలిసి ఎంపీ ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ నాగేశ్వర రావు యాదవ్, డీసీఎస్ఓ వెంకట కృష్ణుడు, జిల్లా సహకార అధికారి చెన్నమ్మ, ఉమ్మడి కర్నూలు జిల్లా గొర్రెల పెంపక దారుల సహకార సంఘం చెర్మన్ శ్రీనివాసులు, రాష్ట్ర కురువ కార్పొరేషన్ డైరెక్టర్ రామకృష్ణ, డీసీఎంఎస్ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మాజీ ప్రధాని ఇందిరాగాంధీకి ఘన నివాళులు

విశాలాంధ్ర –ఆదోని : మాజీ ప్రధాని ఇందిరాగాంధీ 41 వర్ధంతి సందర్భంగా శుక్రవారం ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగిందని వార్డు కౌన్సిలర్ చలపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాజీ ప్రధాని జ్ఞాపకార్థంగా ఇందిరా నగర్‌లో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ఇళ్ల పట్టాలు అందజేసి పేదలందరికీ మంజూరు చేయడం జరిగిందనీ, మా కాలనీ వాసుల పాలిట వీర మహిళ, రాణి రుద్రమదేవిగా, ఝాన్సీ లక్ష్మీబాయి వారితో పోల్చుకుంటామన్నారు. మధుబాబు, విశ్వనాథ్, కౌన్సిలర్ చిన్న, లక్ష్మణరావు, టైలర్ నరసింహులు, ఆటో లక్ష్మన్న, మాదాస్ హనుమంతు, ఆర్టీసీమల్లి, సూరి, మహేంద్ర పాల్గొన్నారు.

ప్రజల ఆమోదయోగ్యంతో విస్తరణ పనులు

విశాలాంధ్ర – కర్నూలు సిటీ: నగరాభివృద్ధిలో భాగంగా చేపట్టే రహదారి విస్తరణ పనులను ప్రజలందరి ఆమోదయోగ్యంతోనే కొనసాగిస్తామని నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ ప్రదీప్ కుమార్ తెలిపారు. శుక్రవారం కిడ్స్ వరల్డ్ నుండి బుధవారపేట బ్రిడ్జి వరకు చేపట్టే రహదారి విస్తరణలో భాగంగా, ఉస్మానియా కళాశాల వద్ద కొలతలను రోడ్ డెవలప్‌మెంట్ ప్లాన్ బృందం పునఃపరిశీలించినట్లు సీపీ తెలిపారు. కార్యక్రమంలో పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, బిల్డింగ్ సూపర్వైజర్ మధుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.